తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
13 సెప్టెంబర్ 2026

• భారీగా కొలువు దీరిన విగ్రహాలు
• ఊరూవాడా గణపతి విగ్రహాల ప్రతిష్ఠ
• విద్యుద్దీపాలతో వెలిగిపోనున్న జిల్లా
• గణపతి విగ్రహాలకు భలే డిమాండ్
• మట్టి విగ్రహాలు వాడాలంటున్న పర్యావరణ వేత్తలు...

## చవితి వేడుకలకు..సర్వం సిద్ధం



**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 12(జనంసాక్షి):** వినాయకుడు, విఘ్నేశ్వరుడు, లంబోదరుడు, గణనాథు డు, గణపతి ఇవన్నీ ఆయన పేర్లే. ఏ పూజ చేయాలన్నా.. కార్యక్రమాలు నిర్వహించినా.. శుభకార్యాలు జరిగినా తొలుత ఆయన పూజ చేయాల్సిందే. ఆది దంపతులైన పార్వతీ, పరమేశ్వరుల ముద్దుల పుత్రుడు, విఘ్నాలకు అధిపతి అయిన వినాయకుడు జన్మదినం వినాయక చవితి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించేందు కు జిల్లా వాసులు సిద్ధమయ్యారు. ఏ వాడ చూసినా వినాయకుడి పాటలే, వినాయకుడి విగ్రహాలే.అందరికీ శుభాలు చేకూర్చే వినాయకుడి పండుగకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరగాలని జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టింది.

**వాడవాడలా కొలువుతీరిన గణనాథుడు......**

చిన్న, పెద్ద అన్న తేడా లేకుండా చవితి వేడుకలకు జిల్లా వ్యాప్తంగా అందరూ సిద్ధమవుతున్నారు. ఈ నెల 14 (సోమవారం) వినాయక చవితి పర్వదినం. పండగను పురస్కరించుకుని వాడవాడలా గణనాథులను కొలువు దీర్చేందుకు యువత చవితి పందిళ్లు సిద్ధం చేశారు. రంగు రంగుల అలంకరణలతో, ధగధగలాడే విద్యుత్ కాంతులతో మంటపాలను ప్రత్యేకంగా అలంకరించారు. నిర్వాహకులు వినాయకుల ప్రతిమలు కొనుగోలు చేసి ప్రతిష్ఠకు సర్వం సిద్ధం చేశారు. దీంతో ఆదివారమే జిల్లాలో పండగ సందడి కనిపించింది. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్, పటాన్చెరు, నారాయణఖేడ్, జోగిపేట్ తదితర పట్టణాల్లో పండగ కోలాహలం నెలకొంది. గ్రామాల నుంచి యువత విగ్రహాలు కొనుగోలు చేసేందుకు సమీపంలోని మియాపూర్, లింగంపల్లి, పటాన్చెరు తరలివచ్చారు. పట్టణవాసులు సైతం విగ్రహాలు తీసుకువెళ్లేందుకు రహదారుల పైకి వచ్చారు. ఈ నేపథ్యంలో ఎక్కడ చూసినా వినాయకచవితి సందడి వాతావరణం నెలకొంది.

**ఇలా పూజిద్దాం....**

సర్వవిఘ్నాలను తొలగించే పర్వదినంగా చెప్పబడుతున్న భాద్రపద చవితి నాడు వచ్చే వినాయక వ్రతాన్ని అత్యంత నిష్టగా ఆచరించాలి. ఓ పీటపై మట్టితో చేసిన గణపతిని అలంకరించి పూజకు సిద్ధంచేసి పెట్టుకోవాలి. దీపారాధన, ఘంటానాదం చేస్తూ వినాయక శ్లోకంతో పూజ ప్రారంభించాలి. పసుపు, గంధంతో వినాయకుడి చిన్న ప్రతిమను కూడా ఏర్పాటు చేసుకుని మంత్ర భూయిష్ఠంగా వ్రతమాచరించాలి. గజాననుని కి అత్యంత ఇష్టమైన అటవీ ప్రాంతాల్లో దొరికే వివిధ రకాల ఆకులు,



పూలు, గరికతో పాటు పసుపు, కుంకు మలతో పూజించాలి. పూజ అనంతరం వ్రత విశిష్టతను తెలిపే కథలను పురోహితుడు చదువుతుండగా శ్రద్ధగా వినాలి. నైవేద్యాన్ని స్వామికి సమర్పించిన అనంతరం భక్తిశ్రద్ధలతో స్వీకరించాలని శాస్త్రం చెపుతోంది. స్వామి ముందు గుంజిళ్లు తీయడం ఆనవాయితీగా వస్తోందని, బేసి సంఖ్య వచ్చేవిధంగా కనీసం మూడు పోట్లయినా వెళ్లి గణపతికి గుంజిలు తీయాలని శాస్త్రాలు చెబుతున్నాయి.

**ఉత్సవ మంటపాల ఏర్పాట్లు పూర్తి...**

జిల్లాలో గణేశ్ ఉత్సవ మంటపాల ఏర్పాట్లు పూర్తి చేశారు. వెదురు తడికెలతో మంటపాలు నిర్మించి, వాటిపై వర్షపు నీరు పడకుండా ప్లాస్టిక్, టార్పెట్లను కప్పారు. మంటపాల లోపల ప్రత్యేక ఆకర్షణగా పలుచటి శిల్కు వస్త్రాలతో తెరలు కట్టి, వాటికి అదనపు ఆకర్షణగా రంగుల కాగితాలు, బెలూన్లు, ప్లాస్టిక్ డెకొరేటెడ్ సామగ్రిని ఏర్పాటు చేశారు. మిరిమిట్లు గొలిపేలా విద్యుత్తు దీపాలు అమర్చారు. మంటపాల వైపు వచ్చే దారులకు ఇరువైపులా సిరీస్ బల్బులతో ఓం, స్వస్తిక్, గణపతయే నమః అనే అక్షరాలతో విద్యుత్తు దీపాలను వెలిగించారు. మార్కెట్లో గణేశ్ మంటపాలకు కట్టే కాషాయ వర్ణం పతకాలు, జెండాలు, డెకరేషన్ సామగ్రి కొనుగోళ్ల సందడి బాగా ఉంది.

**మార్కెట్లో సందడి... ఊపందుకున్న పూజా సామగ్రి కొనుగోళ్లు.....**

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పట్టణంలో సందడి కనిపిస్తోంది. సంగారెడ్డి లోని ఓల్డ్ బస్టాండ్, న్యూ బస్టాండ్, పోతిరెడ్డిపల్లి చౌరస్తా, బైపాస్ రోడ్డు, మల్కాపూర్ చౌరస్తా తదితర ప్రాంతాల్లో ప్రత్యేక స్టాళ్లు వెలిశాయి. ముఖ్యంగా పట్టణం చుట్టూ సందడి నెలకొంది. మట్టి వినాయక విగ్రహాలు, చెరకు గడలు, ఎలక్కాయతో పాటు వివిధ రకాలైన పండ్లు, మామిడాకులు, ఉత్తరేణాకులు, ముగ్గు రంగులు విక్రయిస్తున్నారు.




## ఎస్ఐఆర్‌లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

• బీఎల్ఓలకు సబ్ కలెక్టర్ సలోని చప్రా హెచ్చరిక



**ఉప్పునుంతల,(జనంసాక్షి):** ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సబ్ కలెక్టర్ సలోని చప్రా సూచించారు. ప్రత్యేక ప్రచార దినోత్సవం సందర్భంగా శనివారం ఉప్పునుంతల మండలాన్ని ఆమె సందర్శించారు.

ఈ సందర్భంగా ఎస్ఐఆర్, ప్రత్యేక ప్రచార దినోత్సవానికి సంబంధించిన పనులపై బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లకు పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల వివరాలను పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరుకు సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎన్నికల ప్రక్రియలో బీఎల్ఓల బాధ్యత కీలకమని పేర్కొన్న సబ్ కలెక్టర్.. తమకు అప్పగించిన విధుల్లో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చేసినట్లు గుర్తిస్తే సంబంధిత బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రత్యేక ప్రచార దినోత్సవాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తాసిల్దార్ రమేష్ నాయక్ బిఎల్ఓ, బిఎల్ఏ లు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలి

• జిల్లా జడ్జి సుదర్శన్




**సిద్దిపేట బ్యూరో, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** సమయము వనరులు వృధా కాకుండా కేసులను లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కరించుకోవచ్చని జిల్లా జడ్జి మరియు జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ చైర్మన్ సుదర్శన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టులో జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ సమయం, వనరులు వృధా కాకుండా సివిల్ మరియు క్రిమినల్ కేసులు ఏవైతే లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చో అలాంటి కేసులను పరిష్కరించుకునేం దుకు ఇరువార్గాలు ముందుకు రావాలని అన్నారు. లోక్ అదాలత్ లో రాజీ పడడం ద్వారా ఇరువర్గాల మధ్య ఉన్న సమస్యను సామరస్య పూర్వకంగా వన్‌టైం సెటిల్మెంట్ ద్వారా పరిష్కరించుకోవడమే కాకుం దా ఇరువర్గాల మధ్య సామరస్యం పెరుగుతుందని అన్నారు.

ఈ లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా కేసుల పరిష్కరించుకోవడమే కాకుండా ప్రభుత్వ సహకారం కూడా ఆయా వ్యక్తులకు అందిస్తుందని అన్నారు. దివ్యాంగుజన్ కౌశల్ వికాస్, దివ్యాంగ్జన్ రోజ్గార్ సేతు కార్యక్రమాల పై అవగాహన కల్పించి సంక్షేమశాఖ దివ్యాంగుల సంక్షేమం, పింఛన్ కోసం ధరకాస్తులు స్వీకరణ కార్యక్రమాలు, గ్రామీణ అభివృద్ధి శాఖ, ఆర్ సేటీ ద్వారా శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించే వినూత్న కార్యక్రమం.

ఈ కార్యక్రమంలో తీసుకోవడం జరిగిందని అన్నారు. ఎంప్లాయిమెంట్ డిపార్ట్మెంట్ ద్వారా దివ్యాంగులకు ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సమర్థనం ట్రస్ట్, ఐసిఐసిఐ ప్రోడెన్షియల్, వేదాస్ సొల్యూషన్, మెడిప్లస్, ఆర్ సేటీ ద్వారా ఈ మేళాకు హాజరైన 175 మందికి ఇంటర్వ్యూ నిర్వహించి 30 మందికి ఉద్యోగ అవకాశాన్ని కల్పించడం జరిగిందని అన్నారు. లీడ్ బ్యాంకు ద్వారా రుణాలను పొందే అవకాశాన్ని కూడా ఈ సందర్భంగా కల్పించామని తెలిపారు. అనంతరం కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన గ్రామీణ అభివృద్ధి శాఖ,సంక్షేమ శాఖ, ఉపాధి కల్పన శాఖ మరియు లీడ్ బ్యాంక్ స్టాళ్లను పరిశీలించారు.

శనివారం జిల్లా కోర్టుతోపాటు దుబ్బాక, గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్ లలో గల కోర్టులలో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమాల ద్వారా మొత్తం కేసులు పరిష్కరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి జయ ప్రసాద్, జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ బాబు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

• మట్టి గణపతులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్చెరు సెప్టెంబర్ 12(జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, ప్రకృతి హితమే పండుగల పరమార్థమని, ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శనివారం పటాన్చెరు పట్టణంలోని గాంధీ థీమ్ పార్క్ సర్కిల్‌లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. ప్రతి పండుగ వెనుక ఓ మహోన్నత



లక్ష్యం దాగి ఉంటుందని అన్నారు. ప్రకృతితో మమేకమవుతూ నేల, నీరు, చెట్టు, పుట్ట తదితర ప్రకృతి శక్తులను ఆరాధించడం భారతీయ సంస్కృతి లో భాగమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని సూచించారు. ప్రతి ఏటా బల్దియా ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఈ ఏడాది సుమారు 600 మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా సహకరించాల ని, వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ జరుపు కోవాలని ఎమ్మెల్యే జీఎంఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాయ్ కాడి విజయ్ కుమార్, ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధు సూదన్ రెడ్డి, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## న్యాయం పొందేందుకు లోక్ అదాలత్ మంచి వేదిక

• జడ్జి ఎం హిమాబిందు..

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** నారాయణఖేడ్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జడ్జి ఎం.హిమబిందు సమక్షంలో కక్షి దారుల పరస్పర అంగీకారంతో మొత్తం 574 కేసులను రాజీమార్గం లో పరిష్కరించినట్లు తెలిపారు. సమయం, ఖర్చు ఆదా చేసుకుని త్వరితగతిన న్యాయం పొందేందుకు లోక్ అదాలత్ మంచి వేదిక అని జడ్జి పేర్కొన్నారు. ప్రజలకు సులభంగా, వేగంగా న్యాయం అందించడమే లక్ష్యంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీఐలు శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎస్సైలు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్వార్డ్ తరలి వెళ్ళిన స్థానిక బ్రాహ్మణులు....



**పెద్ద శంకరంపేట, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** కర్ణాటకలోని ధార్వర్డ్ లో హయగ్రీవ స్వామి ఆలయ ప్రాంగణంలో జగద్గురువులు శ్రీ సత్యాత్మ తీర్థ మధ్వ మహా స్వామి వారి 31వ చాతుర్మాస్య దీక్ష వ్రతం గత నెల రోజులుగా కొనసాగు తుంది. లోకకల్యాణం కోసం స్వామి వారి చేతుల మీదుగా ప్రతి రోజు మూల రాముల వారి పూజ, ప్రసాదం, తప్త ముద్రధారణ, ఇత్యాది కార్యక్రమాలు కన్నుల పండగల నిర్వహిస్తు న్నారు. హరి సర్వోత్తమ వాయు జీవోత్తమా అని భక్తుల నినాదాల తో ఆలయ ప్రాంగణ క్రిక్కిరిసిపోయింది. తెలంగాణ రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గుడి చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో పేట, ఖేడ్ చెందిన బ్రాహ్మణోత్తములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి



**చిన్న శంకరంపేట, సెప్టెంబర్ 12(జనం సాక్షి):** మండలంలోని కొరివిపల్లిలో ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణాలు మీనా మైనంపల్లి రోహిత్ ఇచ్చినా అభివృద్ధి పనులు మరియు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు కోర్విపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం పెంచి త్వరగా పూర్తి చేయాలనే సంకల్పంతో గ్రామంలోని ప్రతి నిర్మాణాని పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్ తో చర్చించు కుంటూ వారికీ పూర్తి స్థాయిలో సహారం అందిస్తున్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముత్తిగల రామచంద్ర,శీ, ఉదయ్ కుమార్, బిక్కనూరు రాములు, లాస్మగాళ్ల రాములు తదితరులు పాల్గొన్నారు,

## గుర్తుతెలియని కారు ఢీకొని వ్యక్తిమృతి..

**గండీడ్,సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** గుర్తు తెలియని వాహనం ఢీకొని,రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన,గండీడ్ మండలంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం..రెడ్డిపల్లి గ్రామానికి చెందిన,బీసు వెంకటరెడ్డి(57)శుక్రవారం గండీడ్ నుంచి రెడ్డిపల్లి గ్రామానికి రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా.. మహబూబ్‌నగర్ వైపు నుంచి కోస్గి వైపు వెళ్తున్న గుర్తుతెలియని కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో.ఈప్రమాదంలో తీవ్రంగా గాయ పడిన వెంకటరెడ్డి అక్కడికక్కడే,మృతిచెందినట్లు తెలిపారు.మృతుడి మొదటి భార్య కుమారుడు రాజేందర్‌రెడ్డి, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేస్ నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు, మహమ్మదా బాద్, ఎస్ఐ శేఖర్ రెడ్డి,తెలిపారు.

## వింజపల్లిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం




**కోహెడ, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** మండలంలోని వింజపల్లి గ్రామంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. సిద్దిపేట ఆధ్య నేత్ర ఆసుపత్రి డాక్టర్ బాలకిషన్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అన్నాడి శ్రీజ-జీవన్‌రెడ్డి డాక్టర్ బాలకిషన్‌ను శాలువాతో సత్కరించారు. కంటి సమస్యలు ఉన్నవారిని గుర్తించి, అవసరమైన వారికి సిద్దిపేట ఆధ్య ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్




**చిన్న శంకరంపేట, సెప్టెంబర్ 12 (జనం సాక్షి):** 18 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్క యువతీ యువ కులు ఓటు హక్కు పొం దేందుకు మండలంలో ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ మాలతి తెలిపారు. శనివారం చిన్నశంకరంపేట మండలంలోని శాలిపేట, సంగాయిపల్లి, చెన్నై పల్లి, మడూర్, మాదాపూర్, మాందాపూర్ తండా, గజగట్లపల్లి గ్రామాలను పరిశీలించి ఓటు హక్కు గురించి బిఎల్ఓ లను తెలుసుకున్నారు. ప్రతి యువత 18 సంవత్సరాలు నిండితే ప్రత్యేక కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**సదాశివపేట, సెప్టెంబర్ 12(జనంసాక్షి):** సదాశివపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారు లకు రూ.7.25 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. సంగారెడ్డిలోని జగ్గారెడ్డి నివాసం వద్ద డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి, చేర్యాల ఆంజనేయులు, సదాశివపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, చందాపూర్ సర్పంచ్ మల్లికార్జున్, మండల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం నియామకం



**కోహెడ, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** మండలంలోని తంగళ్ళ పల్లి గ్రామంలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని పార్టీ అధ్యక్షుడు శెట్టి సుధాకర్, సర్పంచ్ బోయిని సంపత్, సర్పంచ్ పరివేద లక్ష్మణ్, జిల్లా, మండల సీనియర్ నాయకులతో కలిసి ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా బండిపెల్లి నారాయణ గౌడ్, అధ్యక్షుడు ఇటి క్యాల రాజమౌళి, ప్రధాన కార్యదర్శి బుర్ర రవి,ఉపాధ్యక్షులు,యాటెల్లి రాజమౌళి, ఉప్పరపెల్లి నరేష్, కార్యదర్శులుగా కొత్తూరు సదానం దం, బత్తిని సంపత్ కుమార్, కోశాధికారి, శిగిరి రాజు గౌరవ సలహాదారులు పాము శ్రీకాంత్, పిల్లి కనకయ్య, ఆర్గనైజింగ్ సెక్ర టరీలుగా చిగిరి కొమరయ్య,పిల్లి సత్యనారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ అబ్దుల్ రఫీ కార్యవర్గ సభ్యులు రాధారం శ్రీనివాస్, గడ్డం ఆంజనేయులు, ఎర్రవెల్లి పవన్ కుమార్ జాగిరి సంతోష్, ముంజ సత్యనారాయణ, రేవోజు మహేందర్ ,పచ్చిమట్ల సదానందం, చుక్క గురుదేవ్. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మల– జయరాజు, వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు గాదాసు రాజు దూలం శ్రీనివాస్ గౌడ్ పులి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు మంద ధర్మయ్య కార్యదర్శి గోరిట్యాల లక్ష్మణ్, పార్టీ ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి కోహెడ సర్పంచ్ బందెల సుజాత–బాలకిషన్, మాజీ సర్పంచులు. నియోజక వర్గ అధ్యక్షుడు సనత్ రెడ్డి,గుండారెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు జాప రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తల్లి మరణం తట్టుకోలేక కుమారుడి ఆత్మహత్య

• తల్లి మృతితో తీవ్ర మనస్తాపం.. చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య

**పెద్ద శంకరంపేట, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** మెదక్ జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. తల్లి మరణాన్ని తట్టుకోలేక కుమారుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పెద్ద శంకరంపేట మండలంలో విషాదాన్ని నింపింది. మండలంలోని మక్తల్లక్ష్మాపూర్‌కు చెందిన బేతమ్మ (45) కుటుంబ కలహాల నేపథ్యంలో హైదరాబాద్‌లో ఉరేసుకుని మృతి చెందినట్లు సమాచారం.

తల్లి మృతితో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె కుమారుడు ప్రవీణ్(.21 ) కూడా పెద్ద శంకరంపేట మండలం కోలపల్లి సమీపంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. వరుస విషాద ఘటనలతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. బేతమ్మ కొన్నేళ్ల క్రితం భర్తతో కలిసి బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వెళ్లినట్లు సమాచారం. అయితే





కుటుంబ కలహాల నేపథ్యంలో ఆమె ఆత్మహత్యకు పాల్పడి నట్లు తెలుస్తోంది. తల్లి మృతితో తీవ్రంగా కలత చెందిన కుమారుడు కూడా ఈ దారుణ నిర్ణయానికి పాల్పడినట్లు స్థానిక ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి శవాన్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

## ప్రతిభ కనబరిచిన
# పోలీసు సిబ్బందికి సీపీ అభినందనలు




**కోహెడ, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** కోహెడ మండలంలో వరుస దొంగతనాలు, ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ చోరీలకు పాల్పడుతున్న నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని సిద్దిపేట సీపీ రష్మి పెరుమాళ్ ఐపీఎస్ అభినందించారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో విశేష ప్రతిభ చూపిన సిబ్బందిని 'సీపీ కనెక్ట్' కార్యక్రమంలో భాగంగా ప్రశంసించి ప్రశంసాపత్రాలను అందజేశారు. హుస్నాబాద్ సీఐ శ్రీధర్, కోహెడ హెడ్ కానిస్టేబుల్ సంపత్, కానిస్టేబుల్ జి.వేణు, హోంగార్డు లింగస్వామిని సీపీ ప్రత్యేకంగా అభినందించారు. పోలీసు సిబ్బంది సమర్థవంతమైన పనితీరును ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

# క్యూఆర్ స్టిక్కర్‌తో వాహనానికి భద్రతా కవచం

- వాహన భద్రతకు స్మార్ట్ క్యూఆర్ స్టిక్కర్
- వాహన భద్రతలో సరికొత్త ముందడుగు ఎన్‌జీఎఫ్ 132
- సంగారెడ్డి డీఎస్పీ ఏ. సత్యయ్య

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** **క్యూఆర్ స్టిక్కర్ వాహనానికి భద్రతా కవచంలా** సంగారెడ్డి డీఎస్పీ ఏ.సత్యయ్య చేతులమీదుగా ఎన్‌జీఎఫ్ 132 – సంప్రర్క బ్రోచర్, క్యూఆర్ స్టిక్కర్‌ను ఆవిష్కరించారు. వాహనాలకు సంబంధించిన అత్యవసర సమాచారం, సమాచార మార్పిడిని సులభతరం చేసే ఈ క్యూఆర్ స్టిక్కర్‌తో పలు సదుపాయాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. నో పార్కింగ్ హెచ్చరిక, అత్యవసర సంప్రదింపు, తాళం హెచ్చరిక, వాహనం తరలింపు సమాచారం, తలుపు లేదా కిటికీ హెచ్చరిక, వాహనం ఉన్న ప్రదేశాన్ని గుర్తించడం వంటి సదుపాయాలు ఇందులో ఉన్నాయని పేర్కొన్నారు. వాహన యజమాని మొబైల్ నంబర్ గోప్యతను కూడా కాపాడుకోవచ్చన్నారు.

కార్లు, ద్విచక్ర వాహనాలు, స్కూటర్లు, ఆటోలు, వాణిజ్య వాహనాలకు ఈ క్యూఆర్ స్టిక్కర్ ఉపయోగపడుతుందని ఎన్‌జీఎఫ్ 132 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంపిణీదారుల సిబ్బంది తెలిపారు. ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం ద్వారా రహదారి భద్రత, అత్యవసర సమాచార వ్యవస్థపై చైతన్యం పెంచవచ్చని పేర్కొన్నారు.



**వాహన భద్రత క్యూఆర్ స్టిక్కర్ ఆవిష్కరణ... డి ఎస్పి సైదా నాయక్..**

వాహనదారుల భద్రత, అత్యవసర సమయాల్లో సమాచార చేరవేత లక్ష్యంగా రూపొందించిన ఎన్‌జీఎఫ్ 132 సంప్రర్క బ్రోచర్, వాహన భద్రత క్యూఆర్ స్టిక్కర్‌ను జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, టౌన్ సీఐ రవి, ఎస్ఐ లవకుమార్, రూరల్ ఎస్ఐ రాజేందర్‌రెడ్డి సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్‌జీఎఫ్ 132 సిబ్బంది మాట్లాడుతూ.. క్యూఆర్ స్టిక్కర్ ద్వారా అత్యవసర సమయంలో వాహన యజమానికి సులభంగా సమాచారం చేరవేయవచ్చన్నారు. అలాగే వ్యక్తిగత ఫోన్ నంబర్ గోప్యతను కాపాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వాహన భద్రతతో పాటు అత్యవసర సమాచారం చేరవేత, పార్కింగ్ సమస్యల పరిష్కారానికి ఈ విధానం ఉపయోగకరంగా ఉంటుందని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పంపిణీదారుల సిబ్బంది నవీన్ వర్మ పేర్కొన్నారు.




# మట్టి గణపతినే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం




**నర్సాపూర్, సెప్టెంబరు 12 (జనంసాక్షి):** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సీఐ రంగకృష్ణ, ఎస్ఐ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో గిరిదీపం ప్రైవేట్ హైస్కూల్‌కు చెందిన 125 మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా 101 మట్టి గణేష్ విగ్రహాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. పీఓపీ, ప్లాస్టిక్ విగ్రహాల నిమజ్జనంతో జలవనరులు కలుషితమవుతాయని సీఐ తెలిపారు. భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, మట్టి విగ్రహాలనే వినియోగించాలని సూచించారు.

# ఆర్టీసీ మెకానిక్ గల్లంతు



**ఉప్పునుంతల, (జనంసాక్షి):** ఉప్పునుంతల మండలం జప్తి సదగోడు గ్రామానికి చెందిన గద్ద సహదేవ్ (46) గల్లంతైనట్లు ఉప్పునుంతల పోలీసులు తెలిపారు. ఆయన అచ్చంపేట ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 5న ఉదయం సుమారు 10:30 గంటలకు విధులకు వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పి తన ద్విచక్ర వాహనం టీఎస్ 31 కే 6595పై అచ్చంపేట ఆర్టీసీ డిపోకు వెళ్లారు. అనంతరం ఇంటికి తిరిగి రాలేదు. ఇంటి నుంచి వెళ్లే సమయంలో నీలం రంగు గీతలు ఉన్న చొక్కా, బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కుటుంబ సభ్యులు, బంధువులు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో సహదేవ్ భార్య గద్ద జ్యోతి ఈ నెల 12న ఉప్పునుంతల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జ్యోతి వయస్సు 38 సంవత్సరాలు, కూలి పనులు చేస్తూ జప్తి సదగోడు గ్రామంలో నివసిస్తున్నారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు గల్లంతు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సహదేవ్ ఆచూకీ తెలిసిన వారు ఉప్పునుంతల ఎస్సై పి.మహేష్ – 8712657738, ఉప్పునుంతల పోలీస్‌స్టేషన్ 8712665496 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అరిగె సుధాకర్

**చేర్యాల, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** డిజిటల్ విద్యలో వినూత్న ఆవిష్కరణలు చేస్తూ విద్యార్థులకు మెరుగైన బోధన అందిస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు అరిగె సుధాకర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. మరుమాముల, నర్సాయిపల్లి, ముస్త్యాల, సలక్‌పూర్ పాఠశాలల్లో పనిచేసిన ఆయన ప్రస్తుతం తాడూరు పాఠశాలలో బోధిస్తున్నారు. భౌతిక శాస్త్ర అంశాలను సులభంగా అర్థమయ్యేలా ఇంటరాక్టివ్ సిమ్యులేషన్లతో డిజిటల్ బ్లాక్ రూపొందించారు. స్టూడెంట్ అటెండెన్స్ యాప్, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ కంటెంట్‌తో వినూత్న విధానాలను అమలు చేస్తున్నారు. శుక్రవారం మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, జిల్లా అధికారుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యావేత్తలు, నాయకులు అభినందించారు.



## ఘనంగా ఎమ్మెల్యే
# డాక్టర్ వంశీకృష్ణ జన్మదిన వేడుకలు

- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**అచ్చంపేట, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జన్మదిన వేడుకలను పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పలువురు యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన దాతలకు అనంతరం సర్టిఫికెట్లు, బైక్ హెల్మెట్లను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులు మాట్లాడుతూ, రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ తీగకు తగిలి ఎద్దు మృతి



**తెలకపల్లి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** కరెంట్ తీగ తగిలి ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. శనివారం ఈ సందర్భంగా అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లక్నారం గ్రామానికి చెందిన రైతు తలారి చిన్నయ్య తన పొలంలో ఎద్దును మేపుతుండగా కంప చెట్ల పొదల్లో ప్రమాదకరంగా పడి ఉన్న కరెంట్ తీగ ఎద్దు మెడకు చుట్టుకోవడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతి చెందిన ఎద్దును చిన్నయ్య వారం రోజుల క్రితమే తెలకపల్లి సంతలో రూ.95 వేలకు కొనుగోలు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉండటమే ఘటనకు కారణమని ఆరోపిస్తూ, విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు రూ.95 వేల నష్టపరిహారం అందించడంతో పాటు పొలాల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను వెంటనే సరిచేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## ప్రజా ఉద్యమాల
# ధృవతార సీతారాం ఏచూరి



**బెజ్జంకి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** సీపీఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి సందర్భంగా సీపీఎం బెజ్జంకి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకుడు బొమ్మిడి సాయికృష్ణ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఏచూరి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడి జాతీయ నాయకుడిగా ఎదిగారని అన్నారు. సామాజిక న్యాయం, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం కృషి చేశారని తెలిపారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు, పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా
# వీరభద్రుని కళ్యాణ మహోత్సవం



**రాయికోడు, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** మండల కేంద్రమైన రైకోడ్‌లో వెలసిన శ్రీ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని చైర్మన్ సతీష్ కులకర్ణి,ఈవో శివరుద్రప్ప స్వామి ఆధ్వర్యంలో శనివారం ఆలయ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. లక్ష బిల్వార్చన కార్యక్రమం ముగింపులో భాగంగా కళ్యాణ మహోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేకం ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి కార్యక్రమానికి కొనసాగించారు అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం సుధాకర్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి దంపతులతో పాటు స్థానిక ఎస్సై చైతన్య కిరణ్ దంపతులు, మాజీ ఎంపీపీలు కేదార్నాథ్ పాటిల్, రామ్ రెడ్డి, మునిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ ఇందూరు కృష్ణ, పలువురు డైరెక్టర్లు, అర్చకులతోపాటు నాయకులు డాక్టర్ వెంకటేశం,దుర్గేష్, వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన నేత రాజిరెడ్డి



## రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

**శివ్వంపేట, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** ఎన్నికల్లో ఓటమి చెందిన అనునిత్యం ప్రజల్లో ఉంటూ జనం మెచ్చిన నేతగా రాజిరెడ్డి కీర్తింపబడుతున్నారని శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చింతల వెంకట్ రాం రెడ్డి, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, మాధవరెడ్డిలు అభిప్రాయపడ్డారు.

శివ్వంపేట మండల కేంద్రంలో రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్లను శనివారం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణీ మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు పోషకాహారం ఎంతో అవసరమన్నారు.

గర్భధారణ సమయంలో తల్లికి అవసరమైన పోషకాలు అందితే తల్లి ఆరోగ్యంతో పాటు పుట్టబోయే శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు దోహదపడుతుందని రాజిరెడ్డి పేర్కొన్నారు. సమాజంలో సామజికంగా, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు పోషకాహారాన్ని అందించడం అభినందనీయమని వెంకట్ రాం రెడ్డి, మాధవరెడ్డి, నవీన్ గుప్తాలు అన్నారు. రాజన్న ఫౌండేషన్ ద్వారా గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్లను అందించడం ద్వారా వారి ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతున్నామని వారు తెలిపారు.

గర్భిణీలకు అవసరమైన పోషకాహారంపై అవగాహన కల్పించడంతో పాటు, ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మండల నాయకులు సుధీర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బుర్ర మురళిగౌడ్, మాజీ జెడ్పీటీసి కమలా పూల్ సింగ్, సీనియర్ నాయకులు లక్ష్మీకాంతం, గంగాయపల్లి వెంకటేష్, దొంతి రెడ్డి రామచంద్ర రెడ్డి, మురళీధర్ రెడ్డి, ఆంజనేయులు, బానగారి శ్రీనివాస్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సర్పంచులు అరుణ రెడ్డి, పుట్ట మహేందర్, గెంసింగ్ నాయక్‌లతో పాటు నాయకులు, కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### ఫుట్‌పాత్ ఆక్రమణలపై

## మున్సిపల్ అధికారులు దాడులు

**ఫుట్ పాస్ ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తే కేసులు నమోదు**



**తూప్రాన్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** తూప్రాన్ మున్సిపల్ ఆక్రమంగా ఫుట్పాస్, జాతీయ రహదారిని ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న ఆక్రమాణదారులపై పోలీసులు, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ దాడి నిర్వహించారు. ఫుట్పాస్‌ను ఆక్రమిస్తే ఇకపైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ హెచ్చరించారు. జాతీయ రహదారిని ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తే ట్రాఫిక్ అంతరాయానికి ఆటంకం కలిగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## కారు ఢీకొని సేర్ప్ సీసీ మృతి



**కొండాపూర్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** విధి నిర్వహణకు ఆటోలో వెళ్తున్న సేర్ఫ్ సీసీ నిర్మల కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. సెప్టెంబర్ 10న సంగారెడ్డి నుంచి కొండాపూర్‌కు వెళ్తుండగా కిష్టయ్యగూడెం ఎక్స్ రోడ్డు వద్ద కారు ఆటోను ఢీకొట్టింది. ప్రమాదంలో నిర్మలతో పాటు ఆటో డ్రైవర్, సుమిత్ర గాయపడ్డారు. నిర్మలకు తల, ఛాతీపై తీవ్ర గాయాలు కావడంతో సంగారెడ్డి, అనంతరం హైదరాబాద్ నల్లగండ్లలోని సిటిజన్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సెప్టెంబర్ 11న రాత్రి మృతి చెందారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సోమేశ్వరి తెలిపారు.

## ఎస్సీ సెల్ మండల జనరల్ సెక్రటరీగా చంద్రం నియామకం



**కొండాపూర్, సెప్టెంబర్ 12(జనంసాక్షి):** మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన చంద్రంను కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా నియమించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఈ నియామకం చేపట్టారు.

ఈ సందర్భంగా వనపర్తి చంద్రం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎస్సీ సెల్ మండల జనరల్ సెక్రటరీ పదవి అప్పగించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో ఎస్సీ సెల్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని చంద్రం తెలిపారు.

## బీఆర్ఎస్‌కు దళిత నాయకుడు దొరకలేదా?



**బెజ్జంకి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** మానకొండూర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టేందుకు స్థానిక దళిత నాయకుడు దొరకలేదా? అని కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు ప్రశ్నించారు. బెజ్జంకిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్సీ సెల్ నాయకులు కొంకటి రాములు, మాతంగి అనిల్, బోనగిరి ప్రసాద్ మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష పదవుల్లో ఒక్క దళితుడికి కూడా అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. ఇతర ప్రాంతం నుంచి నాయకుడిని తీసుకొచ్చి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టిన బీఆర్ఎస్ నేతలు దళితుల గురించి మాట్లాడటం విడ్డూరమన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బెజ్జంకి, శంకరపట్నం మండలాలకు దళితులను అధ్యక్షులుగా నియమించారని, మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని దళిత మహిళకు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోలేక బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై అసత్య ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రావుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీయే రాజమార్గం.. లోక్ అదాలత్ తీర్పే అంతిమం

- **నర్సాపూర్‌లో జాతీయ లోక్ అదాలత్**




**నర్సాపూర్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** రాజీయే రాజమార్గమని, లోక్ అదాలత్‌లో వెలువడే తీర్పు అంతిమ తీర్పు అని న్యాయమూర్తి ఎం.హేమలత అన్నారు. శనివారం ఈ సందర్భంగా న్యాయమూర్తి హేమలత మాట్లాడుతూ.. రాజీ చేయదగిన కేసుల్లో ఇరుపక్షాలు పరస్పర సహకారంతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. స్నేహపూర్వక వాతావరణంలో వివాదాలను పరిష్కరించుకోవడం ద్వారా సమయం, ఖర్చు ఆదా అవుతాయని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించిన కేసుల్లో వెలువడే తీర్పు అంతిమమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో నర్సాపూర్ కోర్టు ఏజీపీ డి.శ్రీధర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.శ్రీనివాస్‌గౌడ్, లోక్ అదాలత్ బెంచ్ సభ్యురాలు శాస్త్రుల మధుశ్రీశర్మ, లీగల్ సర్వీసెస్ న్యాయవాది కాట్రోత్ రాజునాయక్, కౌడిపల్లి ఎస్ఐ అమరేందర్‌రెడ్డి, చిలప్‌చెడ్ ఎస్ఐ నర్సింలు, ఎక్సైజ్ ఎస్ఐ, సీనియర్ న్యాయవాదులు ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, ఈ.సత్యనారాయణ, సి.హెచ్. స్వరూప రాణి, పి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు నాగరాజు, జాట్రోత్ రవినాయక్, ఏ.సాయిరాం, బి.మానయ్య, నీలవేణి, కోర్టు సూపరింటెండెంట్ ఎం.ఎల్.సూర్య ప్రకాశ్, లీగల్ సర్వీసెస్ టైపిస్ట్ కం అసిస్టెంట్ కే.సుభాష్, కోర్టు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పోలీసు సిబ్బంది, కక్షిదారులు హాజరయ్యారు.

## అల్లాపూర్‌ను పచ్చని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

- **సొంత నిధులతో వివిధ రకాల మొక్కల కొనుగోలు**
- **సర్పంచ్ నారాయణ యాదవ్**



**మునిపల్లి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** గ్రామాన్ని పచ్చని, పరిశుభ్రమైన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సర్పంచ్ నారాయణ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ప్రతి వీధి, గల్లీలో పచ్చదనం పెంపొందించాలనే ఉద్దేశంతో సర్పంచ్ నారాయణ తన సొంత నిధులతో వివిధ రకాల మొక్కలను కొనుగోలు చేసి గ్రామానికి తీసుకువచ్చారు.సుమారు 25 రకాల మామిడి మొక్కలతో పాటు సపోటా, సీతాఫలం, లక్ష్మణపాలం, రామపాలం, కొబ్బరి, జామ, ఉసిరి, నిమ్మ, దానిమ్మ, అల్లనేరేడు, అవకాడో, వేప, మేడి తదితర మొక్కలను గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో నాటారు.పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం, భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ నారాయణ తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు పచ్చదనానికి ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

"ప్రతి ఇంటి వద్ద, ప్రతి వీధిలో పచ్చదనం పెంపొందించడమే లక్ష్యం" అని సర్పంచ్ నారాయణ తెలిపారు.

## ఆరోగ్యాన్ని మించిన భాగ్యం లేదు



**వెల్దుర్తి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** కీర్తిశేషులు డాక్టర్ పెద్ద నరసింహులు వర్ధంతి సందర్భంగా ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవాన్ని పురస్కరించుకుని వెంకటేశ్వర నర్సింగ్ హోమ్స్‌లో హెల్త్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఎక్స్‌పర్డ్ సూపర్ స్పెషాలిటీ డిజిటల్ క్లినిక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్లు శ్రీనివాస్, వినయ వ్యాధుల నివారణ, సకాలంలో వైద్యులను సంప్రదించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని డీఆర్ పట్నాయక్ తెలిపారు. డిజిటల్ క్లినిక్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్పెషలిస్టుల సేవలు స్థానికంగానే పొందవచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు లక్ష్మోజి, శ్రీనివాస్, వినయ, డీఆర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



**బెజ్జంకి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** విద్యా రంగంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిన 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు ఏబీవీపీ నాయకుడు అడుకని వీరేశంను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

అరెస్టులతో విద్యార్థుల గొంతును నొక్కలేరని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు ఏబీవీపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు.

## మట్టి విగ్రహాలని పూజించాలి



**తూప్రాన్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షనే ధ్యేయంగా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ తెలిపారు. మట్టి వినాయక ప్రతిమలను పంపిణి చేసిన సందర్భంగా మాట్లాడారు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి మున్సిపల్ నుంచి ఉచితంగా విగ్రహాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశి రెడ్డి గారు, కమిషనర్ రమేష్ కుమార్ పాల్గొన్నారు.మున్సిపల్ ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, మున్సిపల్ ప్రజలు పాల్గొన్నారు.

## హరీష్‌రావు వెంటనే రాజీనామా చేయాలి

### ఏఎంసి చైర్మన్ దేవులపల్లి యాదగిరి



**నంగునూరు, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటూ రాజకీయ ప్రయోజనాల కోసమే పాకులాడుతున్న మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని టిపిసిసి కార్యదర్శి, నంగునూరు, చైర్మన్ దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. ?గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో మిగిలిపోయిన అసంపూర్తి పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేగా హరీష్ రావుపై ఉందన్నారు. ప్రతిపక్ష హోదాను కేవలం అసత్య ప్రచారాలకే పరిమితం చేసిన హరీష్‌రావు ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత కోల్పోయారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ మండల నాయకులు దాసరి కిషన్, కందికట్ల రాజుతదితరులు పాల్గొన్నారు.


## ఆసుపత్రిలో యువకుడికి పరామర్శ




**శ్రీరంగాపూర్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):**
శ్రీరంగాపూర్ బస్టాప్ వాసి ఎల్లప్ప (19) పొరపాటున ఎలుకల మందు తాగి వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసి సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్, సామాజికవేత్త గంధం నాగరాజుతో కలిసి శనివారం ఆసుపత్రిలో పరామర్శించారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆత్మహత్య ఆలోచనలు వద్దని సూచించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, 104 సిబ్బంది పాల్గొన్నారు.

### వంట చేస్తుండగా

## చీరకు మంటలు.. మహిళ మృతి





**కొల్చారం, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బ్రహ్మోండ్లపల్లి పారిజాత (50) ఇంట్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు చీరకు మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనలో తీవ్రంగా కాలిన గాయాలై ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. మంటలను గమనించిన పొరుగువారు రాచమల్ల శ్రీనివాస్ గౌడ్, ముద్దంగుల ఎల్లమ్మ వెంటనే అక్కడికి చేరుకున్నప్పటికీ, అప్పటికే పారిజాత మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొహినుద్దీన్ తెలిపారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- **తూప్రాన్ డిఎస్పి నరేంద్ర గౌడ్**



**తూప్రాన్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. తూప్రాన్ పట్టణంలో శాంతి కమిటీ సమావేశం లో పాల్గొని ప్రసంగించారు.
నవరాత్రి ఉత్సవాలలో డీజేలకు అనుమతి లేదని సుప్రీంకోర్టు నిషేధించిందని తెలిపారు వాటి వల్ల ప్రజల ప్రాణాలకు హాని కలుగుతుందని ఉద్దేశంతో నిషేధించిందని చిన్న సౌండ్‌తో మాత్రమే సౌండ్ బాక్స్‌లు పెట్టుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని విద్యుత్ కనెక్షన్లు విద్యుత్ శాఖ వారు ఇస్తారని ఎప్పుడు ఇలాంటి సహాయ సహకారాలు కావాలన్నా 24 గంటలు అందుబాటులో ఉంటామని తెలిపారు. మంటపాల వద్ద చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయవద్దని విద్యుత్ కనెక్షన్లు విద్యుత్ శాఖ వారు కనెక్షన్ ఇస్తారని కొత్త వైరు మాత్రమే వాడాలని అతుకులు ఈ వాడవద్దని విద్యుత్ షార్ట్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు.
ఎవరి మండపాల వద్ద వారు జాగ్రత్తలు తీసుకోవాలని సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని నిమజ్జనం రోజు తగు జా ఇప్పటివరకు వినాయక నవరాత్రులు ప్రశాంత వాతావరణంలోని జరుపుకుంటున్నామని తెలిపారు.
మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్, ఎంఆర్ఓ, విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు, రబ్బానీ సత్తర్ గణేశ్ మండపాల నిర్వాహకులు, తూప్రాన్ మండల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డీఎస్పీ గారు మాట్లాడుతూ గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు గణేష్ ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికార లాంఛనాలతో నిర్వహించాలి

- **బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్**



**చేర్యాల, సెప్టెంబర్ 12(జనంసాక్షి):** తెలంగాణ విమోచన దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో నిర్వహించాలని బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్ డిమాండ్ చేశారు. చేర్యాల పట్టణ కేంద్రంలో బిజెపి పార్టీ పత్రిక సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్ మాట్లాడుతూ. గత 25 సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం అధికార లాంచనాలతోటి రాష్ట్ర ప్రభుత్వం జరపాలని సుదీర్ఘ పోరాటం చేస్తుంది.మన పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలలో ఏ పార్టీ అధికారంలో ఉన్న వారి రాష్ట్ర విమోచన దినోత్సవ కార్యక్రమాన్ని అక్కడి ప్రభుత్వము అధికార లాంఛనాలతోటి జరూపు తున్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో భారతదేశానికి 1947లో స్వతంత్రం వస్తే నైజాం పరిపాలనలో ఉన్న తెలంగాణ ప్రాంతానికి 1948లో స్వతంత్రం రావడం జరిగింది. నైజాం అకృతాలకు, దోపిడీలను అడ్డుకొని ప్రాణాలర్పించిన వారందరినీ స్మరించుకొని, వారి యొక్క త్యాగాలను భావితరాలకు అందించాలని భావన ఇక్కడున్న రాష్ట్ర ప్రభుత్వాలకు లేదు. చరిత్రహీనులను ఈ దేశానికి ద్రోహం చేసిన, ఈ దేశంలో ఉన్న సంస్కృతికి నిలయాలైన దేవాలయాలను భూస్థాపితం చేసిన ఔరంగజేబు యొక్క చరిత్రను అందిస్తున్న దీనస్థితి ఇక్కడున్న ప్రభుత్వాలది అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతోమంది తమ ప్రాణాలను లెక్కచేయకుండా పోరాటం చేసిన యోధులు,వారి మానప్రాణాలను త్యాగం చేసిన త్యాగమూర్తుల ఘనతను భావితరాలకు అందించాలంటే పాఠ్యపుస్తకాలలో లిఖించవలసిన అవసరం ఉంది. కానీ ఈ రాష్ట్రంలో గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కరోజు కూడా తెలంగాణ విమోచన దినోత్సవం అధికారుల అంచనాలతో జరపలేదు, తెలంగాణ విమోచన దినోత్సవం మతం రంగు పూసి రాజకీయ పబ్బం గడుపుతున్న ఈ రెండు పార్టీలను తరిమికొట్టవలసిన అవసరం ఉంది. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు, బిజెపి గుర్జకుంట సర్పంచ్ కాసెట్టిపండు, పట్టణ ప్రధాన కార్యదర్శి పంగ సిద్ధులు, బిజెపి పట్టణ నాయకులు ఎండి షాదుల్లా, కొట్టే చంద్రమౌళి, ఔషర్ల నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శి మనిష్, బిజెపి సీనియర్ నాయకులు వడ్లకొండ వెంకటేష్, బింగి శీను, గుడ్ల ఆంజనేయులు, బిట్ల వెంకటేష్, ఇప్పకాయల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



**మక్తల్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, సర్వతోముఖాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయులు మరాఠీ వెంకట్రాములు జిల్లా విద్యాశాఖ చేత జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా బిజ్వార్ గ్రామంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదుగుటకు వెంకట్రాములు చేస్తున్న కృషిని కొనియాడారు. ఆయన బోధనలను శ్రద్ధగా విని పాటిస్తే విద్యార్థులు జీవితంలో గొప్పస్థాయికి చేరుకుంటారని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు మరింత ఉత్సాహంతో విద్యను బోధించి, భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో కూడా అవార్డులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ వాకిటి శివ కుమార్, గెస్ట్ లెక్చరర్ ఎన్. తిరుపతి, ప్రైవేట్ ఉపాధ్యాయులు హెచ్.నర్సింహా, చిన్న నర్సింహా, రమేష్, ప్రవీణ్, చిన్న చంద్రప్ప, శ్రీకాంత్, శివ, బాల ఆంజనేయులు, అభి, భీమేశ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా అథ్లెటిక్స్ పోటీలు








**మక్తల్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
స్థానిక పట్టణంలో లక్ష్య అథ్లెటిక్స్ సెంటర్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ పోటీలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి, జిల్లా అథ్లెటిక్స్ సెక్రటరీ రమణ విచ్చేసి, జెండా ఊపి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా లక్ష్య అథ్లెటిక్స్ సెంటర్ కోచ్ జగదీశ్ మాట్లాడుతూ, మక్తల్ పట్టణంలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, ఆణిముత్యాల వంటి క్రీడాకారులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. తమ సెంటర్‌లో అర్హులైన విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులకు ఉద్యోగ రంగంలో 2 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షణీయమని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.
?ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి రమేష్ రావు, అంబాదాస్, రమణ, పరంజ్యోతి, రాజేశ్వరి, సందీప్, భీమారెడ్డి, అంజి, రమేష్, హర్షవర్ధన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. క్రీడా పోటీలు విజయవంతం కావడంతో విద్యార్థుల్లో, నిర్వాహకుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

# వినాయక ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి



- **జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.జిల్లా జెడ్‌పీ కార్యాలయంలో వివిధ కుల, మతాలకు చెందిన పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ఒకరి మత సంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుందని అన్నారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే పాటలు, వ్యాఖ్యలు చేయకుండా యువతకు సూచించాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే పుకార్లు, నిర్ధారణ లేని సందేశాలను నమ్మవద్దని, తప్పుడు ప్రచారాలకు దూరంగా ఉండాలని సూచించారు.

వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించదలచిన వారు తెలంగాణ పోలీస్ పోర్టల్ ద్వారా ముందస్తు సమాచారం తప్పనిసరిగా నమోదు చేయాలని ఎస్పీ తెలిపారు. మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిమజ్జనం తేదీ, సమయం, మార్గం తదితర వివరాలను ముందుగానే నమోదు చేయాలని సూచించారు.

మండపాలను రహదారులు, కాలిబాటలు, ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించే ప్రదేశాల్లో ఏర్పాటు చేయరాదన్నారు. విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవడంతో పాటు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రాత్రి వేళ కనీసం ఇద్దరు లేదా ముగ్గురు వాలంటీర్లు పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు.



అధిక శబ్దంతో కూడిన లౌడ్‌స్పీకర్లు, డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనల మేరకు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మైకులు, స్పీకర్లు వినియోగించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే మండప నిర్వాహకులతో పాటు డీజే యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మండపాల వద్ద టపాకాయలు, మందుగుండు సామగ్రి నిల్వ చేయరాదని, అగ్నిప్రమాదాల నివారణకు ఇసుక బస్తాలు, నీటి డ్రమ్ములు, అత్యవసర లైట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. బలవంతంగా చందాలు వసూలు చేయడం, జూదం, మత్తు పదార్థాల వినియోగం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడరాదన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, భారీ విగ్రహాల ఏర్పాటును సాధ్యమైనంత వరకు నివారించాలని కోరారు.

అత్యవసర పరిస్థితుల్లో డయల్-112కు లేదా సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, వివిధ మతాల పెద్దలు పోలీసు శాఖకు సహకరించి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు.

కార్యక్రమంలో సంగారెడ్డి డీఎస్పీ, టీపీసీసీ కార్యదర్శి తోపాజి అనంత కిషన్, మున్సిపల్ కౌన్సిలర్ కూన సంతోష్, రెవెన్యూ శాఖ ప్రతినిధి జైరాం, మున్సిపల్ శాఖ ప్రతినిధి జైరాం, డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్, వివిధ కుల, మతాలకు చెందిన పెద్దలు, గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరులో కాంగ్రెస్ మెరుపు ధర్నా




**పెబ్బేరు, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** దళిత వర్గానికి చెందిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెరుపు ధర్నా నిర్వహించారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదేశాల మేరకు పెబ్బేరు మండల పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

స్థానిక సుభాష్ చౌరస్తా నుండి ప్రధాన రహదారి మీదుగా డప్పు వాయిద్యలతో ర్యాలీ చేపట్టి అనంతరం చౌరస్తాలో తాత మధు దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన వ్యక్త పరిచారు., పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, మాట్లాడుతూ దళిత వ్యతిరేక పార్టీ కీ ప్రజలు గుణపాఠం చెప్పాలని ఆరోపించారు.

ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళిత నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పాటుపడడం అభినందనీయం



**అమీన్పూర్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** సొంత నిధులు వెచ్చించి కాలనీలా అభివృద్ధికి పాటుపడడం అభినందనీయమని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. అమీన్పూర్ సర్కిల్ బీరంగూడ డివిజన్ రాఘవేంద్ర కాలనీలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్ రూ.25 లక్షల సొంత నిధులతో చేస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ప్రజల సమస్యలను అర్థం చేసుకొని ఆ సమస్యలను పరిష్కరించిన స్థానిక నాయకులు ముందుకు రావాలన్నారు. ఇలాంటి అభివృద్ధి పనులకు సహకారం అందిస్తున్న అందరిని అభినందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్ స్థానిక నాయకులు, కాలనీ పెద్దలు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ శివాజీ సేన గణేష్ మండలి వినాయక ఉత్సవాలు

- **ఉత్సవాలను ప్రారంభించిన మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతిరాజ్**

**మెదక్ టౌన్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** మెదక్ పట్టణంలోని 24వ వార్డులో శ్రీ శివాజీ సేన గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణనాథుని ఆగమన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి ఇచ్చారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెదక్ పట్టణ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను యువత, మండలి నిర్వాహకులు సమన్వయంతో, క్రమశిక్షణతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని పిలుపునిచ్చారు. భక్తుల కోలాహలం,



మంగళవాయిద్యాల నడుమ శ్రీ శివాజీ సేన గణేష్ మండలి ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గణనాథుని దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివాజీ యువసేన గణేష్ మండలి నిర్వాహకులు, కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు, మహిళలు, చిన్నారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## మనోహరాబాద్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా మేడ్చల్ రామస్వామి ఎన్నిక



**మనోహరబాద్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** మనోహరాబాద్ మండల ఎస్సీ సెల్ చైర్మన్‌గా మేడ్చల్ రామస్వామి అధికారికంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే సత్యనారాయణ ఆదేశాల మేరకు అధికారికంగా ప్రకటించారు. వీరితోపాటు తూప్రాన్ టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా సర్గల వినీత్ కుమార్ ఎన్నికయ్యారు. మనోహరాబాద్ మండల కేంద్రంలోని మనోహ రెస్టారెంట్ వద్ద వీరి ఇరువురికి అధికారికంగా నియామాక పత్రాన్ని రాష్ట్ర నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి, రాష్ట్ర వైస్ చైర్మన్ కొమ్ము విజయ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ తాడేపు మహేందర్ ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందించారు. ఇందులో మనోహరాబాద్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, తూప్రాన్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు గరిగే నరసింగారావు, అధికార ప్రతినిధి సత్యనారాయణ, నాయకులు చిట్టి మిల్ల అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల నరసింహ, టేక్మాల్ వెంకట్ రెడ్డి, నాగరాజు గౌడ్, మైనార్టీ అధ్యక్షులు జావేద్ పాషా, వెన్నెల్లి కృష్ణ, బక్క శ్రీనివాస్, వి. వెంకట్ రెడ్డి, ఎస్. వై కిట్టు, రేకల నయాందాస్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత స్పీకర్‌కు అవమానం చేస్తే సహించం

- **దళితుల ఆత్మగౌరవం-రాజ్యాంగ గౌరవం**
- **న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుంది**
- **ఎర్రవల్లిలో దళితులు డప్పు కొడితే నేలను శుద్ధి చేయిస్తారా...**
- **బీఆర్ఎస్ తీరుపై కొల్చారం కాంగ్రెస్ నేతల మండిపాటు**
- **కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో**



**కొల్చారం, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆదేశాల మేరకు కొల్చారం మండల కేంద్రంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్పీకర్ పై అనుచిత వాక్యాలు జుగుప్సా కరం నాలుగు కోట్ల ప్రజలకు అవమానం జరిగింది. సభాపతికి జరిగిన అవమానం.. సభ్య సమాజానికి జరిగిన అవమానం. అవమానకరంగా వాక్యాలు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కొల్చారం మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. స్పీకర్ పై జుగుప్సా కరమైన భాష ఉపయోగించడమేంటి? ఫామ్ హౌస్ కు చాలా దూరంలో డప్పు కొట్టారే తప్ప.. ఎవరినీ తిట్టలేదు. దాడి చేయలేదు. దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని మాత్రమే కోరారు. ఎర్రవల్లిలో దళితులు డప్పు కొడితే శుద్ధి చేస్తారా..

అసెంబ్లీ నిబంధనలను ఉల్లంఘిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరును ప్రజలు గమనిస్తున్నారని, దళిత స్పీకర్ ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. విధుల్లో ఉన్న మహిళా పోలీసు అధికారుల పట్ల ప్రతిపక్ష ఎమ్మెల్యేలు అనుచితంగా ప్రవర్తించడం, సిబ్బందిని నెట్టివేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు.

**ఘన్‌పూర్ ఆయకట్టుకు నీరందిస్తాం...**

కొల్చారం, పాపన్నపేట పరిధిలోని ఘన్‌పూర్ ఆనకట్ట (వనదుర్గ ప్రాజెక్టు) కింద ఉన్న ఆయకట్టు రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, పెట్టుబడి సహాయం, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నామని అన్నారు.

**మండల అభివృద్ధికి ప్రాధాన్యం...**

కొల్చారం మండలంలోని గ్రామాలకు లింక్ రోడ్లు, తాగునీటి వసతులు కల్పించడంతో పాటు అర్హులైన పేదలకు స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లుగారి శ్రీనివాసరెడ్డి, సర్పంచులు దేవన్న గారి శేఖర్, నాయిని వెంకట్ గౌడ్ (గజిని), చందాపురం మధుసూదన్ రెడ్డి, నెల్లి రాజు సంగమేశ్వర్, మాజీ ఎంపీటీసీ తుడుం రామకృష్ణ, గ్రామ అధ్యక్షులు ఆశన్న గారి శ్రీశైలం, మల్లేశం, వడ్ల విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో కరువు, ఇసుక కొరతపై చర్చ



**మానవపాడు, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** మండలంలో తక్కువ వర్షపాతం కారణంగా పత్తి, మిరప పంటలు సాగు చేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్వసభ్య సమావేశంలో చర్చించారు. వర్షాలు లేక రైతులు ఆందోళన చెందు తున్నారని, మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని అమరవాయి సర్పంచ్ పి.హుస్సేన్ అధికారులను కోరారు. తక్కువ వర్షపాతంతో పంటల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాలకు అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా సమాఖ్య భవనాలు మంజూరైనా ఇసుక కొరతతో నిర్మాణ పనులు పూర్తి చేయలేకపోతున్నామని సర్పంచులు తెలిపారు. ప్రభుత్వ భవనాల నిర్మాణానికి అవసరమైన ఇసుక పర్మిషన్లు మంజూరు చేయాలని ప్రత్యేక అధికారిని కోరారు. దీనిపై ప్రత్యేక అధికారి వీరప్ప సానుకూలంగా స్పందించారు. సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని మండల సమస్యలపై చర్చించారు.

## బీజేపీ జిల్లా లేబర్ సెల్ కన్వీనర్‌గా అతినారపు వెంకటేష్



**తెలకపల్లి, సెప్టెంబర్ 12, (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా లేబర్ సెల్ కన్వీనర్‌గా అతినారపు వెంక టేష్‌కు లేబర్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అందే శ్రీనివాసులు చేతుల మీదుగా శనివారం నియామక పత్రాన్ని అందుకున్నారు. పార్టీ సిద్ధాంతాల పట్ల ఆయనకున్న అంకిత భావం, క్రమశిక్షణ, నిబద్ధతతో పాటు సమర్థవంతమైన సేవలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా అతినారపు వెంకటేష్ మాట్లా డుతూ తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తూ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు, శు భాకాంక్షలు తెలిపారు.

### కులాంతర వివాహం చేసుకున్న

## దళిత యువకుడి ఇల్లు కూల్చివేత అమానుషం

### అంబేద్కర్ యువజన సంఘం



**మక్తల్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** గద్వాల జిల్లా రేపల్లి గ్రామంలో కులాంతర వివాహం చేసుకున్న దళిత యువకుడి ఇంటిని అమ్మాయి కుటుంబ సభ్యులు జేసీబీలతో కూల్చివేయడాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ పట్టణ శాఖ తీవ్రంగా ఖండించింది. మక్తల్ ఐ.బిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన నిందితులను కఠినంగా శిక్షించాలి. ?బాధితులకు ప్రభుత్వమే నష్టపరిహారం అందించి కొత్త ఇల్లు నిర్మించివ్వాలి. కొత్తగా వివాహం చేసుకున్న దంపతులకు పోలీసులు పూర్తి రక్షణ కల్పించాలి.
ఇది కేవలం ఇంటిపై దాడి కాదని, కుల అహంకారంతో దళితుల ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా వారు అభివర్ణించారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, నాయకులు సందీప్, జుట్ల సాయికుమార్, బాదల్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డి.రాము



**మల్దకల్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** అఖిల భారత యువజన సమాఖ్య తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల్లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కామ్రేడ్ కొండపల్లి డి.రామును భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర,జాతీయ,జిల్లా నాయకులు అభినందించారు.
యువజన సమస్యలపై నిరంతరం పోరాడుతూ, నిరుద్యోగం, విద్య, ఉద్యోగ అవకాశాలు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కొండపల్లి. డి.రాము చేసిన కృషిని నాయకులుఅభినందించారు.విద్యార్థి, యువజన, నిరుద్యోగుల, ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించిన రాముకు రాష్ట్ర స్థాయి బాధ్యతలు దక్కడం సంతోషకరమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువత,నిరుద్యోగ,విద్య వైద్యము ప్రజల సమస్యలపై నిరంతరం ఇంకా పోరాడాలని ఇంకా ఉన్నత పైన పదవులను ఆశించాలని అన్నారు.ఈ కార్యక్రమాలలో సి.పి.ఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, మహబూబ్నగర్ సిపిఐ కార్యదర్శి బాలకిషన్, పూర్వ కార్యదర్శి పరమేశ్వర్ గౌడ్, అల్వాల్ రెడ్డి,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి , రాజు,జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్,ప్రధాన కార్యదర్శిలక్ష్మణ్, జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులు బస్వరాజ్,ప్రవణ్, శివనయక్,నరహరిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లాలో కాంగ్రెస్ మండల నాయకుల నిరసన

- తాత మధు ఎమ్మెల్సీ పదవి నుండి బర్తరఫ్ చెయ్యాలి
- దిశ కమిటీ జిల్లా సభ్యులు మూడవత్ రవి నాయక్



**ఖిల్లా ఘనపురం, 12 సెప్టెంబర్ (జనంసాక్షి):** మండల కేంద్రంలోని స్థానిక ప్రయాణికుల ప్రాంగణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్తగొళ్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు.
ఈ సందర్భంగా దిశ కమిటీ జిల్లా సభ్యులు మూడవత్ రవి నాయక్ కాంగ్రెస్ మాట్లాడుతూ.. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దళిత నాయకుడు శాసనసభ స్పీకర్‌గా ఉండటాన్ని ఓర్వలేకనే ఇలాం టి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. తాతా మధుపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆయన ఎమ్మెల్సీ పదవిని రద్దు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడు తూ.. తాతా మధు చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని, ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో దిశ కమిటీ జిల్లా సభ్యులు మూడావత్ రవి నాయక్,ఘనపూర్ మండల ఇంచార్జ్ బి.కృష్ణ, విజయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ విజయ్ కుమార్, అగారం ప్రకాష్, గంజాయి రమేష్, క్యామ బాలరాజు, డాక్టర్ సురేందర్, క్యామ శ్రీ రాములు, గోపాల్ యాదవ్, ఒమేష్, జయకర్, గోపాల్ నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

**అడ్డాకుల, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** అడ్డాకుల మండల పరిధిలోని జాతీయ రహదారిపై శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.
స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడిబండ గ్రామానికి చెందిన బోయ మేకల బందన్న, బోయ మన్నెంకొండ పని నిమిత్తం బైక్‌పై అడ్డాకులకు వెళ్లి తిరిగి స్వగ్రామమైన గుడిబండకు వస్తుండగా.. కేజీఎన్ దాబా సమీపంలో గుర్తుతెలియని వాహనం వారి బైక్‌ను ఢీకొట్టినట్లు తెలిపారు. ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడగా, సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వారిని చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### సీతారాం ఏచూరి

## ఆశయ సాధనకు కదంతొక్కాలి




**గద్వాల, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** సీపీఎం పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతిని జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించి, ఆయన చిత్రపటానికి నివాళులర్పించా రు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి మాట్లాడుతూ మార్క్సి జం-లెనినిజం సిద్ధాంతాలను పాటిస్తూ పీడిత వర్గాల హక్కుల కోసం ఏచూరి జీవితాంతం పోరాడారని కొనియాడారు. శ్రామికులు, రైతుల హక్కులపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టడమే ఆయనకు నిజ మైన నివాళి అన్నారు. మతోన్మాద, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేసి, సమసమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### అడ్డాకుల రైతులకు

## ఫార్మర్ ఐడీ తప్పనిసరి - ఏఓ బ్యూలాలి



**అడ్డాకుల, సెప్టెంబర్ 12(జనంసాక్షి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తు న్న వివిధ రైతు సంక్షేమ పథకాలను పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోవాలని అడ్డాకుల వ్యవసాయ అధికారి ఏఓ బ్యూలా తెలిపారు.
ఫార్మర్ ఐడీ నమోదు చేసుకునేందుకు రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ తీసుకుని సమీపం లోని రైతు వేదికను సంప్రదించాలని ఆమె సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న రైతు సంక్షేమ పథకాలు, ఇతర వ్యవసాయ సేవలను సులభంగా పొందేందుకు ఫార్మర్ ఐడీ ఉపయోగపడుతుందని తెలి పారు. అడ్డాకుల మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఫార్మర్ ఐడీని నమోదు చేసుకోవాలని ఏఓ బ్యూలా కోరారు.

## వినాయక చవితి అనుమతులకు ఆన్‌లైన్

## దరఖాస్తుల సేవలు

**కొందాపూర్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు అవసరమైన అనుమతుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు తయారు చేసి అందిస్తున్నట్లు శ్యాం ప్రాపర్టీస్ అధినేత శ్యామ్ తెలిపారు.
కొందాపూర్‌లో ఆల్ ఆన్‌లైన్ సర్వీసెస్, డాక్యుమెంట్ రైటర్ సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. మండపాల ఏర్పాటుకు సంబంధించిన అనుమతులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల ఆన్‌లైన్ దరఖాస్తులు, డాక్యుమెంట్ రైటింగ్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నిడ్జింతలో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామివారి గట్టు జాతర

- గోవింద నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం



**కొత్తపల్లి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** నిడ్జింత గ్రామంలో శ్రీ వెంకటే శ్వర స్వామివారి గట్టు జాతర మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శ్రావణమాసం చివరి శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు జరిగిన జాతరకు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆదివారం ప్రధాన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జాతరలో భాగం గా స్వామివారి ఉత్సవ విగ్రహానికి పల్లకి సేవ నిర్వహించి గ్రామంలో ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వేద మంత్రోచ్చారణలు, గోవింద నామస్మరణ మధ్య స్వామివారికి ప్రత్యేక జలాభిషేకం, పూజలు నిర్వహించారు. భక్తులు "గోవిందా.. గోవిందా" అంటూ నామస్మరణ చేయడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంత రించుకున్నాయి. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మహిళలు, యువత, వృద్ధులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో జాతరలో పాల్గొన్నారు. ప్రతి ఏటా శ్రావణమాసం చివరి రెండు రోజుల్లో ఈ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామ పెద్దలు తెలిపారు. తరతరాలుగా కొనసాగుతున్న జాతర గ్రామ ప్రజల్లో భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువకులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. కుటుంబాలకు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు కలగాలని భక్తులు స్వామివారిని ప్రార్థించారు. జాతర విజయవంతం కావడంతో గ్రామ ప్రజలు, ఆలయ నిర్వాహకులు, భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుల పంపిణీ




**వనపర్తి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** వాసవి క్లబ్ వనపర్తి గోల్డ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ పూరి సురేష్ శెట్టి చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని నిర్వాహకులు సూచించారు. మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించడంతో పాటు పర్యావరణాన్ని కాపాడవచ్చని తెలిపారు. వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో, పర్యావరణరహితంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ వనపర్తి గోల్డ్ ప్రెసిడెంట్ ఆకుతోట రాఘవేందర్, సెక్రటరీ దాచా హరీష్, ట్రెజరర్ చిగులపల్లి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. మట్టి వినాయకుల పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**కొల్చారం, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** పోతంశెట్టిపల్లి శివారులోని ఏడుపాయల ఫస్ట్ బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చిన్నచింతకుంటకు చెందిన గొల్ల అనిల్‌కుమార్ (22) మృతి చెందాడు. స్నేహితులతో కలిసి స్కూటీపై ఏడుపాయల ఆలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా అతివేగంతో వాహనంపై నియంత్రణ కోల్పోయి కిందపడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. 108లో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య అనిత ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలనూ నిర్వర్తించాలి



**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** మద్యపాన వ్యసనానికి దూరంగా ఉంటూ కుటుంబంతో సంతోషంగా జీవించాలని, ఉద్యోగంతో పాటు కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ సునితరెడ్డి పోలీసు సిబ్బందికి సూచించారు. వనపర్తి ఏఆర్ పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు కిరణ్, నరసింహ మద్యపానానికి బానిసై కుటుంబ సభ్యులకు ఇబ్బందులు కలిగిస్తున్న విషయం పోలీసు శాఖ దృష్టికి రావడంతో, వారిని హైదరాబాద్ డీ-అడిక్షన్ సెంటర్‌కు పంపించి నెల రోజుల పాటు చికిత్స అందించారు.

చికిత్స అనంతరం ఎస్పీ వారిని ప్రత్యేకంగా పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. పోలీసు సిబ్బంది సంక్షేమం విధులకే పరిమితం కాదని, వారి ఆరోగ్యం, కుటుంబ సంతోషం, మానసిక ప్రశాంతత కూడా ముఖ్యమని తెలిపారు. వ్యసనాలు వ్యక్తితో పాటు కుటుంబాన్నీ ప్రభావితం చేస్తాయని, శిక్షతో కాకుండా చికిత్స, కౌన్సిలింగ్, ఆత్మీయతతో సమస్యలను పరిష్కరించేందుకు శాఖ కృషి చేస్తోందన్నారు.

మద్యపానానికి పూర్తిగా దూరంగా ఉండి, కుటుంబ సభ్యులతో ప్రేమగా మెలగాలని, విధుల్లో క్రమశిక్షణ, బాధ్యత, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. గతాన్ని పక్కన పెట్టి కొత్త జీవితాన్ని ప్రారంభించి మంచి భర్తగా, తండ్రిగా, బాధ్యతాయుతమైన కుటుంబ సభ్యుడిగా, క్రమశిక్షణ కలిగిన పోలీసు ఉద్యోగిగా ముందుకు సాగాలని ఎస్పీ భరోసా ఇచ్చారు. తమపై చూపిన శ్రద్ధకు కృతజ్ఞతలు తెలిపిన కిరణ్, నరసింహ ఇకపై మద్యపానానికి దూరంగా ఉంటామని హామీ ఇచ్చారు.

# సత్వర న్యాయం అందించడమే లోక్ అదాలత్ లక్ష్యం

- రాజీ మార్గం ద్వారా కేసులకు సత్వర పరిష్కారం
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాకరాజు శ్రీనివాసరావు
- 3వ జాతీయ లోక్ అదాలత్‌లో 6,617 కేసుల పరిష్కారం




**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** వనపర్తి జిల్లా ప్రధాన న్యాయస్థానం ఆవరణంలో జిల్లా న్యాయ సేవల విభాగం ఆధ్వర్యంలో 3వ జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాకరాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాతీయ లోక్ అదాలత్‌లో వివిధ రకాల కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాకరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ "రాజీ మార్గమే రాజమార్గం" అని పేర్కొన్నారు. లోక్ అదాలత్ ద్వారా అనేక కేసులను ఇరుపక్షాల అంగీకారంతో సత్వరమే పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రాజీ పద్ధతిలో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరుపక్షాలకు త్వరితగతిన న్యాయం లభిస్తుందని అన్నారు. సత్వర న్యాయం అందించడమే లోక్ అదాలత్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని సూచించారు. లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ విలువైన సమయాన్ని ఆదా చేసుకోవచ్చని పేర్కొన్నారు. వనపర్తి లో 3వ జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 6,617 కేసులు రాజీ అయ్యాయని తెలిపారు. ఇందులో 1,639 క్రిమినల్ కేసులు, 19 సివిల్ కేసులు, 4,959 ప్రీ-లిటిగేషన్ కేసులు పరిష్కారమయ్యాయి. లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో కేసులను పరిష్కరించుకోవడం వల్ల న్యాయస్థానాల్లో పెండింగ్ కేసుల సంఖ్య తగ్గడంతో పాటు ప్రజలకు సత్వర న్యాయం అందుతుందని న్యాయమూర్తి తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోక్సో కోర్టు న్యాయమూర్తి, అదనపు జిల్లా జడ్జి కె. లావణ్య బాలరెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి. కలర్చన, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. కవిత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీపా కాసరగడ్డ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- స్కాలర్స్ కళాశాల యజమాన్యం




**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** క్రమశిక్షణ, నిరంతర కృషి, పట్టుదలతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని స్కాలర్స్ జూనియర్ కళాశాల డైరెక్టర్లు డాక్టర్ పి. జగదీశ్వర్, డాక్టర్ జె. వరప్రసాద్‌రావు, డాక్టర్ బి.నాగేశ్వర్‌రెడ్డి సూచించారు. వనపర్తిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో స్కాలర్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత స్థాయి అధికారులుగా ఎదిగి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా మొబైల్ ఫోన్లను దుర్వినియోగం చేయకుండా విద్యాభివృద్ధికి, వ్యక్తిగత ప్రగతికి సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్కాలర్స్ విద్యాసంస్థలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 36 సంవత్సరాలుగా నాణ్యమైన విద్యను అందిస్తూ అనేక మంది వైద్యులు, ప్రొఫెసర్లు, ఇంజినీర్లు, పరిపాలనా అధికారులు తదితరులను తీర్చిదిద్దినట్లు నిర్వాహకులు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్, నీట్, జేఈఈ, ఈఏపీసెట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. అలాగే కళాశాల పూర్వ విద్యార్థులు, గైనకాలజిస్ట్ డాక్టర్ సులోచన, ప్రిన్సిపాల్ శుభాషణ, న్యాయవాది ఆర్. జ్యోతి తదితరులను కూడా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మల్లికార్జున్, కిషోర్, సురేందర్, అనిల్, రవి ,రాజారెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చదువు, ప్రవర్తనపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి




**చేర్యాల, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** విద్యార్థుల చదువు, వ్యక్తిగత ప్రవర్తన, ప్రగతిని తల్లిదండ్రులు నిరంతరం సమీక్షించాలని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయ ప్రిన్సిపల్ పోలోజు నరసింహాచారి సూచించారు. శనివారం గురుకుల పాఠశాలలో తల్లిదండ్రుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, కారణాలను తెలుసుకొని ఉపాధ్యాయులతో చర్చించాలని కోరారు. విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం, గురుకుల విద్యాసంస్థలు నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు. ప్రతి నెల రెండో శనివారం మాత్రమే తల్లిదండ్రులు విద్యార్థులను కలవాలని, తరచూ రావడం వల్ల చదువుపై ఏకాగ్రత తగ్గే అవకాశం ఉందన్నారు. రాష్ట్రస్థాయి యోగా పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడంపై తల్లిదండ్రులు ఉపాధ్యాయులను అభినందించారు. జంక్‌ఫుడ్ వల్ల కలిగే అనారోగ్యంపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకం ఆకట్టుకుంది. పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముదిరెడ్డిపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**రూ.60 లక్షలతో సిసిరోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు**



**గుండుమాల్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** ముదిరెడ్డిపల్లి గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ బందేరి దేవమ్మ కృష్ణయ్య పనులను ప్రారంభించారు. సీఆర్ఆర్--కాడ నిధుల నుంచి గ్రామ అభివృద్ధి పనుల కోసం రూ.60 లక్షలు మంజూరైనట్లు సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకిరెడ్డి విక్రమ్ రెడ్డి తెలిపారు. ఈ నిధులతో సుమారు 500 మీటర్ల పొడవున ముదిరెడ్డిపల్లి మెయిన్ రోడ్డు నుండి వెంకయ్య కట్టా వరకు సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం లభించేలా పనులు ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి, కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏచూరి స్ఫూర్తితో బలమైన పోరాటాలు నిర్మించాలి



**చేర్యాల, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాల సాధనకు సీపీఎం కార్యకర్తలు నిరంతరం పోరాడాలని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఏచూరి రెండో వర్ధంతి సందర్భంగా చేర్యాల సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు నిర్మించాలన్నారు. విద్య, వైద్యం ప్రైవేటీకరణ, కార్పొరేట్లకు ప్రభుత్వ ఆస్తుల అప్పగింత, నిరుద్యోగం, ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సందబోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, కొంగరి వెంకట మావో, బండకింది అరుణ్‌కుమార్, రాళ్లబండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడద లేకుండా త్వరలోనే పరిష్కారం

• జనంసాక్షి కథనానికి స్పందించిన సర్పంచ్

**చేర్యాల, సెప్టెంబర్ 12, (జనంసాక్షి):** చేర్యాల మండలంలోని వీరన్నపేట గ్రామంలో కోతుల బెడద రోజురోజుకూ తీవ్రంగా ఉన్న పరిస్థితికి గ్రామ సర్పంచ్ ఎలికట్టే శైలజ శివశంకర్ స్పందించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి రేషన్ కార్డుదారుడి నుంచి రూ.500 చొప్పున వసూలు చేసి కోతులను పట్టించే కార్యక్రమం చేపట్టడం ప్రారంభించాం కానీ గ్రామంలో చాలా మంది డబ్బులు ఇవ్వలేదు అలాగని కోతులను పట్టడానికి వచ్చిన వ్యక్తులు ఒకసారి పట్టిన తర్వాత మిగిలిన కోతులు బెదురుతాయని అందుకే కొంత సమయం కావాలని అడిగారని తెలిపారు. ఇప్పటివరకు ఎంతమంది డబ్బులు ఇచ్చారో,ఆడబ్బులు ఎక్కడ ఖర్చు చేశామో అన్ని లెక్కలు గ్రామపంచాయితిలో భద్రంగా ఉన్నాయని ఎవరికైనా అనుమానం ఉంటే వారికి వచ్చి చేసుకోవచ్చని జనంసాక్షి కి తెలిపారు.

# మట్టి గణపతులను పూజిద్దాం: తహసీల్దార్ అద్దంకి సునీత



• మంటపాలతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

**ఉప్పునుంతల, (జనంసాక్షి):**
వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టి గణపతులను పూజించేలా ప్రోత్సహించాలని ఉప్పునుంతల తహసీల్దార్ అద్దంకి సునీత సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలనే ఏర్పాటు చేసి పూజించాలని ఆమె కోరారు. వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రముఖ రహదారులను పూర్తిగా దిగ్బంధం చేయకుండా, రాకపోకలకు అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండపాల ఏర్పాటులో ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రహదారులపై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు సహకరించాలని తహసీల్దార్ అద్దంకి సునీత కోరారు.

# ఘనంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ జన్మదిన వేడుకలు



**ఉప్పునుంతల, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కర్నె లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీ ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మెడమోని భాస్కర్, పార్టీ ఇన్‌చార్జి అంతటి శేఖర్‌గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు మద్ది తిరుపతయ్య, సర్పంచులు, ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్, తాతా మధు దిష్టిబొమ్మల దగ్ధం

• బావ బామ్మర్దులను తెలంగాణ నుంచి తరిమికొట్టే రోజులు వస్తాయి
• అధికారం పోయిన అహంకారం తగ్గలేదు
• టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



**శివ్వంపేట, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శివ్వంపేటలో కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించి కేటీఆర్, తాతా మధు దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు అధికారం కోల్పోయినా అహంకారం తగ్గలేదని విమర్శించారు. దళితులకు ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ విస్మరించిందన్నారు. కాంగ్రెస్ దళితులకు సముచిత గౌరవం కల్పిస్తోందని తెలిపారు. తాతా మధుకు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ నాయకులను తెలంగాణ ప్రజలు తిరస్కరిస్తారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రావణమాస పూజలు ముగింపు.. పత్రి నిమజ్జనం



**గుమ్మడిదల, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** బొంతపల్లి శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో ముగిశాయి. లక్ష బిల్వార్చన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి బిల్వపత్రాలతో పూజలు చేశారు. శనివారం పత్రిని ప్రత్యేకంగా ఊరేగింపుగా తీసుకెళ్లి వీరన్న చెరువులో సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేశారు. ఆలయ అర్చకులు, సిబ్బంది, వతందారులు, భక్తుల సమక్షంలో పత్రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాస పూజలకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో ఈఓ రామబ్రహ్మాచారి, వతందారులు, మాజీ చైర్మన్లు, ధర్మకర్తలు, గ్రామ పెద్దలు, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

• మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి






**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, సోదరభావంతో నిర్వహించేందుకు పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. మెదక్ పట్టణం, గ్రామీణ సర్కిల్ పరిధిలోని ఐదు పోలీస్‌స్టేషన్లకు చెందిన గణేష్ మండపాల నిర్వాహకులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రతి మండపాన్ని పోలీసు శాఖ వెబ్‌సైట్‌లో నమోదు చేసి అనుమతి పొందాలని సూచించారు.

మండపాల వద్ద భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, 24 గంటలూ కనీసం ముగ్గురు వాలంటీర్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాలు ఏర్పాటు చేయడంతో పాటు భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మండపాల వద్ద టపాకాయలు కాల్చరాదని స్పష్టం చేశారు.

శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని, డీజేలకు ఎలాంటి అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలను నమ్మవద్దని, సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఉత్సవాల సందర్భంగా బందోబస్తు, నిరంతర గస్తీ, ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు, నిర్వాహకులు పోలీసులకు సహకరించి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్పీ కోరారు. సమావేశంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు మహేష్, కృష్ణమూర్తి, సందీప్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# నంగునూరు మండలంలో కరెంటు కోతలపై ఆగ్రహం

• రాజగోపాలపేట, కొండంరాజుపల్లి సబ్‌స్టేషన్లను ముట్టడించిన రైతులు





**నంగునూరు, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల వ్యాప్తంగా వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతుండటంతో రైతులు రహదారిపైకి వచ్చి నిరసన చేపట్టారు. శనివారం రాజగోపాలపేట, కొండంరాజుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద వివిధ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.

**నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలి...**

పంటలు చేతికి వచ్చే కీలకమైన సమయంలో విద్యుత్ కోతలు విధించడం వల్ల బోర్లపై ఆధారపడి సాగుచేస్తున్న పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన నిరంతరాయ విద్యుత్‌ను అందించాలని డిమాండ్ చేశారు. రాజగోపాల్పేట గ్రామ రైతులు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలిపిన అనంతరం, తమ సమస్యలను విద్యుత్ శాఖ ఏఈ దృష్టికి తీసుకెళ్తూ వినతిపత్రం సమర్పించారు.

**రహదారి దిగ్బంధం...**

కొండంరాజుపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని ఖాతా, గణపురం, గట్లమల్యాల, సంతోష్‌నగర్, కొండంరాజుపల్లి గ్రామాలకు చెందిన రైతులు నంగునూరు–ఖాతా ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. సరైన సమయంలో విద్యుత్ అందకపోతే సాగు తీవ్రంగా దెబ్బతింటుందని, ప్రభుత్వం మరియు విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.

# భూమి సమస్య పరిష్కరిస్తే చదువు కొనసాగిస్తానన్న విద్యార్థిని భవాని

• థ్రెడ్ ఆర్ట్‌తో జగ్గారెడ్డికి చిత్రపటం



**సంగారెడ్డి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** చదువుకోవాలనే తపనకు కుటుంబ ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారడంతో, తన కుటుంబానికి చెందిన భూమి సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకుడు జగ్గారెడ్డిని కలిసిన విద్యార్థిని భవాని తన ప్రత్యేక ప్రతిభతో ఆకట్టుకుంది. రాయికోడ్ మండలం కప్పాడ్ గ్రామానికి చెందిన భవాని పది రోజుల పాటు శ్రమించి థ్రెడ్ ఆర్ట్‌తో జగ్గారెడ్డి చిత్రపటాన్ని రూపొందించి శనివారం సంగారెడ్డి పట్టణంలోని జగ్గారెడ్డి నివాసంలో ఆయనకు బహూకరించింది.

భవాని ప్రస్తుతం అసోసియేటెడ్ చార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్ (ఏ సి సి ఏ) కోర్సు చదువుతోంది. ఇప్పటికే ఫస్ట్ లెవల్ పూర్తి చేసిన ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా గత ఆరు నెలలుగా చదువుకు దూరంగా ఉంటోంది. కుటుంబానికి ఉన్న రెండున్నర ఎకరాల భూమి సుమారు 12 ఏళ్లుగా వివాదంలో ఉండటంతో దానిని విక్రయించలేని పరిస్థితి నెలకొంది. ఈ సమస్య రెవెన్యూ అధికారుల వద్ద పెండింగ్‌లో ఉండటంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది.

చదువు కొనసాగించాలనే పట్టుదల, భూమి సమస్య పరిష్కారమైతే వచ్చే ఆదాయంతో తన చదువును తిరిగి కొనసాగించాలని భవాని భావిస్తోంది. ఈ క్రమంలో తన సమస్యను జగ్గారెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించుకుంది. చిన్నప్పటి నుంచే ఆర్ట్‌పై ఆసక్తి ఉన్న ఆమె ఇంటర్నెట్ ద్వారా థ్రెడ్ ఆర్ట్ తయారీని నేర్చుకుని, పది రోజుల పాటు శ్రమించి జగ్గారెడ్డి చిత్రపటాన్ని రూపొందించింది. తన గ్రామానికి చెందిన పరిచయస్తుల సహకారంతో కాంగ్రెస్ నాయకులు చేర్యాల ఆంజనేయులు, చిమ్నాపూర్ ప్రకాష్, పాస్టర్ మోజెస్‌లను సంప్రదించిన భవాని, తల్లిదండ్రులతో కలిసి జగ్గారెడ్డిని కలిసింది. తాను స్వయంగా రూపొందించిన చిత్రపటాన్ని ఆయనకు అందించి తన కుటుంబ పరిస్థితిని వివరించింది. సమస్యను తెలుసుకున్న జగ్గారెడ్డి స్పందిస్తూ, భూమి సమస్యపై సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చదువును మధ్యలో ఆపకుండా తన లక్ష్యాన్ని చేరుకోవాలని శివానిని ప్రోత్సహించారు. చిత్రపటం బహూకరించేందుకు వెళ్లిన భవాని.. తన భూమి సమస్య పరిష్కారమై చదువును కొనసాగించగలననే నమ్మకంతో తిరిగి వెళ్లింది.

# ఎస్ఐఆర్-2026 ప్రచార దినం



- కౌకుంట్ల, సి.సి.కుంట, దేవరకద్ర మండలాల్లో క్షేత్రస్థాయి పర్యటన
- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్, బ్యూరో సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
SIR-2026 ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార దినం సందర్భంగా కౌకుంట్ల, సి.సి.కుంట, దేవరకద్ర మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
పర్యటనలో భాగంగా కౌకుంట్ల మండలం పుట్టపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రం నంబర్ 156, కౌకుంట్ల గ్రామంలోని పోలింగ్ కేంద్రాలు 157, 158, 159, 160లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే సి.సి.కుంట గ్రామంలోని పోలింగ్ కేంద్రాలు 208, 209, 210, 211, 212, 213లను సందర్శించి, అక్కడ SIR-2026లో భాగంగా చేపడుతున్న ఎన్నికల సంబంధిత కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.
అదేవిధంగా దేవరకద్ర మండలంలోని చిన్న రాజమూర్ గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రాలు 133, 134లను సందర్శించి, SIR-2026 ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లు, ఓటర్లకు కల్పించిన



సౌకర్యాలను పరిశీలించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను పక్కాగా కల్పించాలని అధికారులకు సూచించారు. SIR-2026 ప్రత్యేక ప్రచార దినాన్ని సమర్థవంతంగా నిర్వహించి, అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో




ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తహసీల్దార్లు/ఏఈఆర్‌ఓలు, డిప్యూటీ తహసీల్దార్లు, బీఎల్‌ఓ సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరికి పంచాయతీ భవనం ఏది?

- గ్రామం ఒక్కటే.. పంచాయతీ భవనాలు మాత్రం రెండు!
- సారంగరావుపల్లిలో విచిత్ర పరిస్థితి.. నిధుల వినియోగంపై గ్రామస్థుల ప్రశ్నలు





**గుండుమాల్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**
ఊరు ఒక్కటే.. గ్రామ పంచాయతీ ఒక్కటే.. కానీ పంచాయతీ కార్యాలయ భవనాలు మాత్రం రెండుచోట్ల నిర్మాణం కావడం నారాయణపేట జిల్లా గుండుమాల్ మండలంలోని సారంగరావుపల్లిలో చర్చనీయాంశంగా మారింది. ఒకే గ్రామ పంచాయతీకి రెండు భవనాలు నిర్మాణం కావడం వెనుక నిధుల కేటాయింపు, పరిపాలనా నిర్ణయాలు, అధికారుల పర్యవేక్షణపై గ్రామస్థులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.
సారంగరావుపల్లి, సుబ్యానాయక్ తండా, వాల్యానాయక్ తండాలను కలిపి 2018లో సారంగరావుపల్లిని గ్రామ పంచాయతీ ప్రధాన కేంద్రంగా ఏర్పాటు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. 2019లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సుబ్యానాయక్ తండాకు చెందిన రమేష్ నాయక్ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు.

**రెండు చోట్ల భూమిపూజ.. ఆ తర్వాత నిలిచిన పనులు...**
2023లో కొత్త గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి జీఓ విడుదల కావడంతో అప్పటి సర్పంచ్ రమేష్ నాయక్ గ్రామసభలో తీర్మానం చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సుబ్యానాయక్ తండాలోని సర్వే నంబర్ 28లో పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు.
అయితే సారంగరావుపల్లి గ్రామానికి చెందిన ప్రజలు తండాలో కాకుండా సారంగరావుపల్లిలోనే పంచాయతీ కార్యాలయం నిర్మించాలని కోరుతూ సర్వే నంబర్ 2లో మరో భవనానికి భూమిపూజ చేశారు. దీంతో ఒకే గ్రామ పంచాయతీకి రెండు ప్రాంతాల్లో నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. విషయం అధికారుల దృష్టికి వెళ్లడంతో రెండు భవనాల బేస్‌మెంట్ పనులను పరిశీలించిన అధికారులు సమస్య పరిష్కారం కాకపోవడంతో నిర్మాణాలను నిలిపివేశారు.

**సారంగరావుపల్లిలో రూ.30 లక్షలతో మరో భవనం...**
2024లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సారంగరావుపల్లికి చెందిన రమేష్ నాయక్ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అనంతరం సారంగరావుపల్లిలోనే పంచాయతీ భవనం నిర్మాణానికి కడా నిధుల ద్వారా నిధులు మంజూరు కాగా, పీఆర్‌డీఈ అంజిరెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ.30 లక్షల వ్యయంతో కాంట్రాక్టర్ నిర్మాణ పనులు చేపట్టినట్లు గ్రామస్థులు తెలిపారు.
మరోవైపు సుబ్యానాయక్ తండాలో గతంలో ప్రారంభించిన పంచాయతీ భవనానికి మంజూరైన ఉపాధి హామీ పథకం నిధులు ఆలస్యం కావడంతో ఆ నిర్మాణాన్ని అధికారులు రద్దు చేసినట్లు తెలిపారు. దీంతో తండా ప్రజలు తమ సొంత డబ్బులతో భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.
ఇదే సమయంలో సారంగరావుపల్లిలో నిర్మించిన పంచాయతీ భవనం కూడా పూర్తయింది. పీఆర్‌డీఈ అంజిరెడ్డి భవనానికి సంబంధించిన స్వాధీన పత్రాన్ని ఎంపీడీఓ వేణుగోపాల్‌కు అందజేసినట్లు తెలిపారు. దీంతో రెండు ప్రాంతాల్లో పంచాయతీ భవనాలు పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధం కావడంతో గ్రామంలో చర్చకు దారితీసింది.

**నిధులు ఎలా ఖర్చు చేశారు?**
ఒకే గ్రామ పంచాయతీకి రెండు భవనాలు ఎందుకు నిర్మించాల్సి వచ్చిందో అధికారులు స్పష్టత ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు. భవనాల నిర్మాణానికి మంజూరైన నిధులు, అంచనా వ్యయం, పనులు చేపట్టిన సంస్థ లేదా కాంట్రాక్టర్ వివరాలు, ఇప్పటివరకు చెల్లించిన బిల్లుల వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.
ఈ అంశంపై స్పష్టమైన నిర్ణయం ఎందుకు తీసుకోలేదని ఎంపీడీఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శిని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిధులు ప్రజా అవసరాల కోసం వినియోగించాల్సి ఉండగా, ఒకే గ్రామ పంచాయతీకి రెండు భవనాలు నిర్మాణం కావడం వల్ల ప్రభుత్వానికి అదనపు ఆర్థిక భారం పడిందా? అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.

**ఏది అధికారిక పంచాయతీ కార్యాలయం?**
రెండు భవనాల్లో ఏది అధికారిక గ్రామ పంచాయతీ కార్యాలయం అనేది అధికారులు స్పష్టంగా ప్రకటించాలని గ్రామస్థులు కోరుతున్నారు. భవిష్యత్‌లో పరిపాలనా పరమైన గందరగోళం లేకుండా పంచాయతీ కార్యాలయానికి సంబంధించి అధికారిక నిర్ణయాన్ని ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నారు.
ఈ విషయమై ఎంపీడీఓ వేణుగోపాల్‌ను వివరణ కోరగా, "సుబ్యానాయక్ తండాలోని భవనంతో మాకు ఎలాంటి సంబంధం లేదు. సారంగరావుపల్లిలో నిర్మించిన భవనాన్నే అధికారిక గ్రామ పంచాయతీ కార్యాలయంగా గుర్తిస్తాం" అని తెలిపారు.